క్లుప్తంగా

విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి



మాట్లాడుతున్న ఎస్‌ఐ కృష్ణప్రసాద్

సరుబుజ్జిలి: విద్యార్థులు సత్ప్రవర్తన, క్రమశిక్షణతో మెలగాలని స్థానిక ఎస్‌ఐ కూటికుప్పల కృష్ణప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు మాట్లాడుతూ 50 రోజులపాటు జయీభవ కార్యక్రమం చేపట్టి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీఓ రమేష్‌సాహు, అధ్యాపకులు నాగేంద్ర, రామకృష్ణ, రామారావు, శ్రీనివాసరావు, వినోద్‌రాజు, విజయ, సంగీత, గౌతమి, విజయ్, తారాచంద్ పాల్గొన్నారు.

రూ.3 లక్షతో ప్రసాదం తయారీ గది నిర్మాణం



ప్రసాదం తయారీ గది

పాతపట్నం: మండల కేంద్రంలోని నీలమణి దుర్గ ఆలయంలో సారవకోట గ్రామానికి చెందిన పోతుమహంతి ఈశ్వరసత్యానారాయణ రూ.3లక్షలతో అమ్మవారి ప్రసాదం తయారీ గదిని నిర్మాణం చేపడుతున్నారని ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు సోమవారం తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ప్రసాదం అందజేందుకు ఈ గది ఉపయోగపడుతుందన్నారు. అమ్మవారి ఆలయం అభివృద్ధికి భక్తులు ముందుకు రావాలని కోరారు.

స్థల సేకరణ



సంఘం సభ్యులకు స్థలం పట్టా అందజేస్తున్న మాజీ సర్పంచ్ వెంకటరమణ

బూర్జ: మండలంలోని లాభంలో శ్రీరామ మత్స్యకార సంఘం భవన నిర్మాణానికి గ్రామ మాజీ సర్పంచ్ పప్పల వెంకటరమణ కృషితో స్థలం సేకరించారు. ఎన్నో ఏళ్లుగా భవన నిర్మాణానికి ప్రయత్నిస్తున్నప్పటికీ సఫలం కాలేదు. ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆదేశాల మేరకు గ్రామస్తులతో వెంకటరమణ మాట్లాడి ఒప్పించారు. సర్వే నంబర్ 199–3 గ్రామ కంఠంలోని 3 సెంట్లకు చెందిన పట్టాను సంఘం సభ్యులకు సోమవారం అందజేశారు. మత్యకార సంఘం నాయకులు అంపోలు సూర్యనారాయణ, అంపోలు మల్లేష్, దువ్వారపు రమణ, 180 కుటుంబాలవారు కృతజ్ఞతలు తెలిపారు.


కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ గోవిందరావు

కొత్తూరు: కార్పొరేట్ ధీటుగా ప్రభుత్వ కళాశాలలు నిలుస్తున్నాయని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ బండారు రవికుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎ.గోవిందరావు అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పదిలో మంచి మార్కులు సాధించి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేరాలన్నారు. ప్రభుత్వ కాలేజీల్లో విశాలమైన తరగతి గదులు, ప్రయోగశాలలు, ఉత్తమ అధ్యాపకుల నియామకం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తమ కాలేజీలో ఈ ఏడాది ఎం–సెంట్ కోచింగ్ ఇస్తున్నట్లు చెప్పారు. తమ కళాశాలలో చదివిన విద్యార్థులు పలు రంగాల్లో ఉన్నత స్థానాల్లో నిలిచారన్నారు. మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు పీఎంఎస్ పథకం ద్వారా రూ.5 లక్షలు మంజూరైనట్లు హెచ్‌ఎం చెప్పారు. పాఠశాల అభివృద్ధికి నాడు–నేడుతోపాటు కేంద్ర ప్రభుత్వం రూ.రెండు కోట్లు మంజూరు చేసిందన్నారు. అధ్యాపకులు కూడూరు గోవిందరావు, బి.లక్ష్మీనారాయణ, ఎస్.అప్పన్న, ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎంపికైన కార్యవర్గం

హిరమండలం: పాతపట్నం నియోజకవర్గ పాస్టర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. సుబలాయిలోని గ్రేస్ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో జిల్లా కమిటీ సభ్యుడు కృపానందం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పాస్టర్ డానియెల్, రవికుమార్, కార్యదర్శిగా బర్నబాస్, సభ్యులుగా బాలరాజు, పీడీ రాజు, ఆశీర్వాదం, రామారావు, కృపానందం, జోషెఫ్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని మిగతా సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

మహిళాభ్యున్నతికి ఆసరా



మెళియాపుట్టి: నమూనా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పేరాడ తిలక్

- వైఎస్సార్ ఆసరా నాల్గో విడత చెక్కుల పంపిణీ
- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, శ్రీకాకుళం వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ ఇన్‌చార్జి పేరాడ తిలక్

సారవకోట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాత అని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని బొంతు జంక్షన్‌లో నాల్గో విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేయ ముఖ్య అతిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్క సంక్షేమ పథకం మహిళలకు వర్తించేలా సీఎం జగన్ చూస్తున్నారన్నారు. మండలంలోని 1047 సంఘాల్లో 10,877 మంది స్వయం శక్తి సంఘాల మహిళలకు ఇప్పటివరకు రూ.24,96,07,436 వారి ఖాతాల్లో జమైందన్నారు. నాలుగో విడతలో రూ.6,24,01,859 మంజూరైందన్నారు. సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య, శ్రీకాకుళం వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పెడాడ తిలక్, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వైస్ ఎంపీపీలు గుణుపురం రామారావు, ఎడ్ల అసిరయ్య, డీఎల్‌డీఏ చైర్మన్ తులసీదాస్, సర్పంచ్‌లు జన్ని సంధ్య, బాడాన కృష్ణారావు, ఇసై షణ్ముఖరావు, కొండాల బాబూరావు, జన్ని అనిరుద్రుడు, పల్లి శ్రీహరి, పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, పార్టీ నాయకులు బొంగు కొండయ్య, నిక్కు రాజశేఖర్, గొర్లె డిల్లీరావు, ఎంపీడీఓ రాంబాబు, తహసీల్దార్ హనుమంతరావు, ఈఓపీఆర్డీ రేణుక, వైఎస్సార్ కాంత్రి పథం ఏపీ శ్రీరాములు, ఏపీఎం గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు పెద్దపీట..

మెళియాపుట్టి: మహిళా సాధికారతకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని, ప్రతీ మహిళ లక్షాధికారి కావాలన్నదే జగనన్న తపన అని, అదే లక్ష్యంతోనే వైఎస్సార్ ఆసరా పథకం అమలు చేయడం జరిగిందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డిశాంతి, శ్రీకాకుళం వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ ఇన్‌చార్జి, రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏపీఎం లలిత ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలో 986 మహిళా సంఘాల్లోని 10, 647 మందికి రూ.5.84కోట్ల చెక్కును అందజేశారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. 2014 నుంచి 2019 వరకు అర్హతే ప్రామాణికంగా పథకాలు ఇచ్చామని తెలుగుదేశం నేతలు వేదికలపైకి వచ్చి చెప్పగలరా? అని ప్రశ్నించారు. మహిళలందరూ జగనన్నకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిశేకం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, కోఆప్షన్ సభ్యుడు భాస్కరదాస్, ట్రైకార్ డైరెక్టర్ సవర ఈశ్వరమ్మ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాధవరావు, మండల నాయకులు బైపోతు ఉదయ్‌కుమార్, పల్లి యోగి, శశిభూషణరావు, పి.జయమునిరావు, స్థానిక ఎంపీటీసీ సభ్యులు పోలాకి జయంతి, కొత్తూరు, హిరమండలం పీఏసీఎస్ అధ్యక్షులు సూర్యనారాయణ, సురేష్, మెళియాపుట్టి ఎంపీడీఓ చంద్రకుమారి, హిరమండలం ఎంపీడీఓ శైలజ, తహసీల్దార్ సరోజిని, ఎంఈఓ దేవేంద్రరావు, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



నరసన్నపేట: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పేరాడ తిలక్



నరసన్నపేట: ఆసరా కార్యక్రమానికి హాజరైన మహిళలు



మెళియాపుట్టి: ఆసరా సమావేశంలో పాల్గొన్న మహిళలు

గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభ గుర్తింపు

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- ముగిసిన నియోజకవర్గ స్థాయి ఆడుదాం–ఆంధ్రా క్రీడా పోటీలు



కబడ్డీ విజేత ప్రియాగ్రహారం జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభను గుర్తించి వారికి మంచి అవకాశాలు ఇవ్వాలన్నదే ఆడుదాం– ఆంధ్రా ఆటల పోటీల ప్రధాన ఉద్దేశమని నరసన్నపేట ఎమ్మెల్యే, జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గడిచిన ఐదు రోజులుగా నిర్వహించిన నియోజవర్గస్థాయి ఆడుదాం–ఆంధ్రా పోటీలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లుడుతూ.. జిల్లా స్థాయికి ఎంపికైన నియోజకవర్గ జట్లుకు అభినందించారు. జిల్లా స్థాయిలో కూడా ప్రతిభ చూపి నరసన్నపేట ఖ్యాతిని ఇనుమడింపజేయాలని కోరారు.

జిల్లా స్థాయికి ఎంపికైన జట్లు..

కబడ్డీ– పురుషుల విభాగంలో ప్రియాగ్రహారం, మహిళల విభాగంలో ప్రియాగ్రహారం, వాలీబాల్– పురుషుల విభాగంలో యారబాడు, ఖోఖో పురుషుల విభాగంలో సారవకోట మండలం పెదలంబ, మహిళల విభాగంలో జలుమూరు మండలం తిమడాం, క్రికెట్–పురుషుల విభాగంలో నరసన్నపేట–4, బ్యాడ్మింటన్–పురుషుల విభాగంలో నరసన్నపేట–4, మహిళల విభాగంలో పోలాకి మండలం అంప్లాం జట్లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, ఎంపీడీఓ మధుసూదనరావు, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు పొన్నాన దాలినాయుడు, జేసీఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గుప్త, ప్రసాద్, పీడీలు, పీఈటీలు పలువురు పాల్గొన్నారు.

ఎస్‌ఐలకు స్థానచలనం

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లా పోలీసు శాఖలో 40 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేశారు. విశాఖ రేంజి కార్యాలయం నుంచి సోమవారం వచ్చిన ఉత్తర్వుల మేరకు ఎస్పీ జీఆర్ రాధిక ప్రకటన విడుదల చేశారు. వీరిలో శ్రీకాకుళం వీఆర్‌లో ఉన్నవారు 26 మంది కాగా ట్రాఫిక్(01), సీసీఎస్(04), డీఎస్‌బీ(03), డీపీటీసీ(01), పీసీఆర్(01), దిశా(01), కాశీబుగ్గ పీఎస్‌ల్లో అటాచ్‌గా కొంతమంది ఉన్నారు. అలాటెడ్, రిపోర్టెడ్‌గా అనకాపల్లి జిల్లా నుంచి నలుగురు, అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి ఇద్దరు, విజయనగరం జిల్లా నుంచి ఒకరు బదిలీపై శ్రీకాకుళం రానున్నారు.

ఎస్‌ఐలు	ప్రస్తుతం పనిచేస్తున్న స్థానం	బదిలీపై వెళ్లనున్న స్థానం
కె.కృష్ణప్రసాద్	సరుబుజ్జిలి	గార
బి.అశోక్‌బాబు	బూర్జ	నరసన్నపేట
ఎస్‌కె ఖాదర్‌భాషా	కాశీబుగ్గ –1	పొందూరు

గిరిజన మహిళకు ఆటో



ఆటో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్

మెళియాపుట్టి: మండలంలోని పద్ద పంచాయతీ సానిపాలెం గ్రామానికి చెందిన గిరిజన మహిళ తౌరగడి పార్వతి ప్రభుత్వ రుణం ద్వారా ఆటో అందజేశారు. మహిళలకు జగనన్న అండగా ఉన్నారనడానికి ఇవే సాక్ష్యాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఆమె సోమవారం లబ్ధిదారురాలికి తన చేతులమీదుగా ఆటోను అందజేశారు. సిద్ధి వినాయక మహిళా సంఘంలో ఉన్న గిరిజన మహిళ తౌరగడి పార్వతికి ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా కేవలం రూ. 20వేలు ముందస్తు డిపాజిట్‌తో రూ.3.7లక్షల విలువ గల ఆటో అందించారని తెలిపారు.

కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ పేరాడ తిలక్, జెడ్పీటీసీ గూడ ఎండయ్య, ఏపీఎం లలిత, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీట్ ఓపెన్ చేస్తాం

కొత్తూరు: జూదం అడుతూ రెండు కంటే ఎక్కువ సార్లు పట్టుబడినవారిపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని స్థానిక సీఐ ఆర్.వేణుగోపాలరావు, ఎస్‌ఐ ఎం.ఎ.అహమ్మద్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం విలేకర్లతో మాట్లాడారు. యాత్రల్లో జూదం, పిక్కాట వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామన్నారు.

యాత్రల పేరుతో అశ్లీల ప్రదర్శనలు చేస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ఒడిశాకు చెందిన మద్యం, సారా అక్రమంగా తరలిస్తే వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామన్నారు. పది లక్షలకు మించి నగదు తరలిస్తే అందుకు సంబంధించిన ఆధారాలు వెంట ఉంచుకోవాలన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం

కొత్తూరు: ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన కూరగాయలు ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని స్థానిక తహసీల్దార్ డి.చక్రవర్తి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో పండించిన పంటలకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉన్నట్లు చెప్పారు. ప్రజల్లోకి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు తీసుకువచ్చిన ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని అభినందించారు. ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనీ ఎస్.సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



కూరగాయలు కొనుగోలు చేస్తున్న తహసీల్దార్ చక్రవర్తి

హిరమండలం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయంలో భాగంగా సాగుచేసిన కూరగాయలను సోమవారం విక్రయించారు. కొనుగోలుదారులు ఆసక్తి కనబరిచారు. సిబ్బంది రాములమ్మ, సీహెచ్ జోగారావు, ఢిల్లేశ్వరావు, శ్రీనివాసరావు, తేజ, వెంకటరత్నం పాల్గొన్నారు.

నేడు ఉర్లాంలో ఆసరా సమావేశం

నరసన్నపేట: మండలంలోని ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఆసరా సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు తెలిపారు. ఉదయం 9 గంటలకు సభ ప్రారంభం అవుతుందన్నారు. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌తో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.

6 నుంచి ప్రజ్ఞ వికాస్ పరీక్షలు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ ప్రతినిధులు

కొత్తూరు: ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6, 7, 8వ తేదీల్లో జిల్లా వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థుల ప్రయోజనం కోసం ప్రజ్ఞ వికాస్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.హరీష్ తెలిపారు. ప్రజ్ఞ వికాస్ పరీక్షల వాల్‌పోస్టర్‌ను కొత్తూరులో సోమవారం ఎస్‌ఎఫ్‌ఐ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ పరీక్ష అబ్జెక్టివ్ టైప్‌లో ఉంటుందన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ ప్రతినిధులు మంజు, యుహన్, జ్ఞానేశ్వరి, బాలు, అరుణ్ పాల్గొన్నారు.

ఇంటింటికీ కుళాయి పనులు వేగవంతం చేయాలి

ఆమదాలవలస రూరల్: గ్రామాల్లో ప్రతీ ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న జల్ జీవన్ మిషన్ పథకం పనులు గ్రామ జల సంఘం కమిటీల ద్వారా నిర్వహించడం జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జల్ జీవన్ పనుల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇంటింటికీ కుళాయి పనులను కమ్యూనిటీ కాంట్రాక్టింగ్ విధానంలో పంచాయతీ కార్యదర్శి, ఇంజినీరింగ్ అసిస్టెంట్, తొమ్మిది మంది స్వయం శక్తి సంఘం సభ్యులతో ఏర్పాటైన గ్రామ జల సంఘాలు బాధ్యతగా నిర్వహించాలన్నారు. జల సంఘం పేరుతో జాతీయ బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేసి పనులు ముమ్మరం చేయాలని సూచించారు. ఏపీఎం కూర్మారావు, జేఈ చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పాతపట్నం: నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 297 జల్ జీవన్ మిషన్ పనులు రూ.47 కోట్లుతో చేపడుతున్నామని, పనులు వేగవంతం చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ జి.మధుసూదనరావు అన్నారు. పాతపట్నం వెలుగు కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు, ఇంజినీర్లతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఈ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీరు అందించేందుకు ఇంటింటికీ కుళాయిలను ఏర్పాటు చేయాలన్నారు. పైప్‌లైన్ పనులు వేగవంతం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు ఆదేశించామన్నారు. జేఈ కల్యాణ్ మాట్లాడుతూ సీది గ్రామంలో రూ.3.37 కోట్లతో ట్యాంకు, ఇంటింటికీ కుళాయి పనులు చేపడుతున్నామన్నారు. పాతపట్నం మేజర్ పంచాయతీలో పలు వీధుల్లో కుళాయి పనులు చేస్తున్నట్లు తెలిపారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



వెదుళ్లవలస వాలీబాల్ టీమ్‌కు బహుమతి అందజేస్తున్న చిరంజీవినాగ్

ఆమదాలవలస రూరల్: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. పట్టణంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయిలో ఆడుదాం–ఆంధ్రా క్రీడా పోటీల్లో గెలిపొందిన క్రీడాకారులకు సోమవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామీణ క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ పోటీల్లో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో తదితర పోటీల్లో గెలుపొందిన వారిని అభినందించారు. సర్పంచ్ చిలకపల్లి సురేష్, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఈఓపీఆర్డీ డి.గోవిందరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హక్కులు, చట్టాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సీఐడీ సీఐ పైడపు నాయుడు

సారవకోట: ఎస్సీ, ఎస్టీల కోసం ఉన్న చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని సీఐడీ సీఐ కె పైడపు నాయుడు సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గిరిజన తెగల హక్కులు, చట్టాలపై మహిళా పోలీసులు, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్టీల కోసం కేటాయించిన చట్టాలను న్యాయబద్ధంగా వినియోగించుకోవాలని, వాటిని దుర్వినియోగం చేయవద్దన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయడంతో పాటు వారి కేసులను వాదించేందుకు లాయర్లను ఏర్పాటు చేస్తున్నాయన్నారు.

అనవసరమైన లింక్‌లను క్లిక్ చేయడంతో పలు సైబర్ మోసాలకు గురవుతున్నారని, దీని వల్ల ఆర్థికంగా నష్టపోతున్నారని ఇటీవల జరిగిన పలు కేసులను ప్రస్తావించారు. రుణ యాప్‌లు, ఇంట్లో కూర్చుని మోబైల్‌లో లైక్‌లు చేయడంతో డబ్బు సంపాదించవచ్చు వంటి ప్రకటనలకు యువత ఆకర్షితులై మోసపోతున్నారని, వీటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. నరసన్నపేట సీఐ ప్రసాదరావు, ఎంపీడీఓ రాంబాబు, డీటీ మధుబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ చిన్నమ్ముడు, సీఐడీ ఎస్ఐ ఐ.గోపి, ఎస్‌ఐ అప్పారావు, హెచ్‌సీ సుధాకరరావు పాల్గొన్నారు.

సేవాభావంతో వ్యాపారం చేయాలి



మందులు షాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: వ్యాపారాలు పూర్తి లాభాపేక్షతోనే కాకుండా కొంతమేర సేవాభావంతో చేయాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. చల్లవానిపేటలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మందుల షాపును సోమవారం ప్రారంభించారు. సొసైటీలన్నీ లాభాల బాటలో నడుస్తున్నాయని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రుణాలు అందజేయడమేనన్నారు.

చిరు వ్యాపారులకు చేయూత..

డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. చిరు వ్యాపారులు వడ్డీ, ప్రైవేట్ ఫైనాన్స్‌ల బారిన పడకుండా వారికి తక్కువ వడ్డీకి పెట్టీ లోన్స్ ఇస్తున్నామన్నారు. జిల్లాలో పెట్రోల్ బ్యాంక్‌లు, ఇతర వ్యాపారాలు చేసే వారికి డీసీసీబీ ద్వారా విరివిగా రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు తక్కువ వడ్డీకి స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, చల్లవానిపేట సొసైటీ అధ్యక్షుడు పి.రాజప్పల నాయుడు, డైరెక్టర్ మూకళ్ల సత్యం, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బుక్కా లక్ష్మణరావు, పి.విజయ్‌కుమార్, కోన దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సేవలు సక్రమంగా అందాలి



రికార్డులు పరిశీలిస్తున్న జడ్జి సన్యాసినాయుడు

పాతపట్నం: స్థానిక సబ్ జైల్‌లో ఉన్న ఖైదీలకు న్యాయ సేవలు సక్రమంగా అందేలా చూడాలని జిల్లా న్యాయ సేవా సమితి కార్యదర్శి, జడ్జి ఆర్.సన్యాసినాయుడు అన్నారు.

పాతపట్నం సబ్ జైల్‌లో జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సును సోమవారం నిర్వహించారు. సబ్‌జైల్‌ను పరిశీలించారు. అక్కడ ఉన్న ఖైదీలతో మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలు, సదుపాయాలు, న్యాయ పరమైన సలహాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలంగా శిక్ష పడినవారికి న్యాయవాదులు ఉన్నారా, లేదా అన్న అంశంపై జైలు సూపరింటెండెంట్ రామును అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత నేరగాళ్ల రికార్డులను పరిశీలించారు. న్యాయవాదులు జి.ఇంద్రప్రసాద్, బి.ఈ.సత్యనారాయణ, జి.రామ్మోహన్‌రావు, పారా లీగల్ వలంటీర్లు, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు



ఎస్‌ఈబీ సీఐ గణపతిబాబు

పాతపట్నం: పాతపట్నం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్‌ఈబీ) పరిధిలో పాతపట్నం, సారవకోట మండలాల్లో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని స్పెషల్ ఎస్‌ఈబీ సీఐ ఆసవు గణపతిబాబు అన్నారు. ప్రహరాజపాలెంలో ఉన్న ఎస్‌ఈబీ స్టేషన్‌లో సోమవారం సీఐగా బాధ్యతలు స్వీకరించారు. అల్లూరి సీతారాంరాజు జిల్లాలోని అరకు ఎస్‌ఈబీ స్టేషన్ సీఐగా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన సీఐ వై.లక్ష్మునాయుడు విశాఖపట్నం జిల్లా గాజువాక ఎస్‌ఈబీ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు సిబ్బంది అభినందనలు తెలిపారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం
9912220343
Office mail : sklmadvt@gmail.com